# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 29 | పేజీలు: 5 | వెల: రూ.4/- | ఆదివారం 21 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## కేఎల్ యూనివర్సిటీకి ఎడ్యుస్కిల్ అవార్డు

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)

కేఎల్ డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఎడ్యుస్కిల్ అవార్డును కైవసం చేసుకుంది. తెలంగాణ, ఏపీ క్యాంపస్‌లు సౌత్ సెంట్రల్‌జోన్‌లో బెస్ట్ ఫర్ఫార్మింగ్ క్యాంపస్‌లుగా ఎంపికయ్యాయి. ఇటీవల సిమ్లాలో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు రామకృష్ణ, వరప్రసాద్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా చాన్సలర్ కోనేరు సత్యనారాయణ హర్షం వ్యక్తంచేశారు.






## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

తెలంగాణ పల్లెల్లో సందడే సందడి

రేపటి నుంచి దసరా శరన్నవరాత్రులు

2




## భారతీయ టెక్ కంపెనీలకు నష్టం

హెచ్-1బీ వీసా రుసుం..

స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు

2

# చీఫ్ జస్టిస్‌తో సీఎం రేవంత్ భేటీ

## కోర్టు భవనాలు, మౌళిక వసతులపై చర్చ



హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)

తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ- అయ్యారు. ఎసిఆర్ హెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.

# 23న మేడారానికి సీఎం

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)

ఈ నెల 23 న మేడారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సందర్శించి సమ్మక్క సారలమ్మ పూజారులను సీఎం సంప్రదించనున్నారు. ఆ తర్వాత పూజారుల సూచనల మేరకు వారి ఆమోదంతో ఆలయ అభివృద్ధిపై డిజైన్లను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేస్తారు. ఈ మేరకు శనివారం మేడారం అభివృద్ధి ప్రణాళికపై సీఎం అధికారులకు సమీక్ష నిర్వహించారు. మేడారం జాతర పనులకు సంబంధించి టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పూజారులు కోరిన విధంగా ప్రస్తుతం ఉన్న ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని ప్రభుత్వం అనుకున్నట్టు తెలిపారు. గద్దెలను యథాతథంగా ఉంచి

..మిగతా 2లో





## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరన్న జాగృతి అధ్యక్షురాలు

తొక్కుకుంటూ వెళ్లాల్సిందే: కవిత

చింతమడకలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటానని వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)

రాజకీయాల్లో ఎవరూ ఎవరికీ చోటివ్వరని, తొక్కుకుంటూ ముందుకు వెళ్లాల్సిందేనని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు విషయమై ఇంకా ఆలోచించలేదని చెప్పారు. కాంగ్రెస్ లోకి వెళతారన్న ప్రచారాన్ని కవిత తిప్పికొట్టారు. తనకు ఆ ఆలోచనే లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఎవరూ తనను

..మిగతా 2లో

# ఆర్మూర్ పసుపు భౌగోళిక గుర్తింపునకు దరఖాస్తు

ఆర్మూర్, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం) ప్రఖ్యాత ఆర్మూర్ పసుపు కోసం ఒక ముఖ్యమైన మైలురాయి చేరుకుంది. ఆర్మూర్ పసుపు దరఖాస్తు విజయవంతంగా జిఐ రిజిస్ట్రీ చెన్నైకి దరఖాస్తు నంబర్ 1624తో సమర్పించబడింది. సాంకేతికంగా సెప్టెంబర్ 19, 2025న చెన్నైలోని జిఐ రిజిస్ట్రీ ఆమోదించింది. ఆర్మూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, మంథని, ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, ఆర్మూరు పేరిట దాఖలు చేశారు. తెలంగాణ హార్టికల్చరల్ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ పిడిగాం సైదయ్య నాబార్డ్ మద్దతుతో ఈ భౌగోళిక గుర్తింపు ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకుడిగా ఉన్నారు, ఆర్మూర్ పసుపు ఆవిర్భావ మూలం, రకాల లక్షణాలు, జీవరసాయన ప్రొఫైలింగ్, రైతుల పద్ధతులు, డిఎన్ఎ ట్యాగింగ్, నిజామాబాద్ జిల్లాలో పండించిన ఆర్మూర్ పసుపు రకం ప్రత్యేక పాత్ర, భౌగోళిక లింకుల గురించి కీలక సమాచారాన్ని సేకరించారు. లి +× మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలువబడే ఉత్తరప్రదేశ్లోని వారణాసిలో ఉన్న హ్యూమన్ వెల్ఫేర్ అసోసియేషన్, జనరల్ సెక్రటరీ, పద్మశ్రీ డాక్టర్ రజనీకాంత్, రైతుల తరపున +× టెక్నికల్ ఫెసిలిటేటర్గా వ్యవహరించి +× దరఖాస్తును



దాఖలు చేశారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజి రెడ్డి మాట్లాడుతూ, 'భౌగోళిక సూచిక (+×) రిజిస్ట్రేషన్ రైతులకు, ముఖ్యంగా ఆర్మూర్ పసుపును పండించే వారికి గేమ్-ఛేంజర్ కానుందని, ప్రీమియం ధర, మార్కెట్ , ఎగుమతి సామర్థ్యం వంటి ఆర్థిక ఉ మార్కెట్ ప్రయోజనాలు ' +× ట్యాగ్ తో ముడిపడి ఉన్నాయని అన్నారు. '+×-ట్యాగ్ చేయబడిన ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాల వల్ల ఇత్తులు అధిక ధరలు పొందుతారని తెలిపారు. హార్టికల్చరల్ విశ్వవిద్యాలయం తెలంగాణ ఉ ద్యానవన వారసత్వాన్ని రక్షించడానికి కృషి చేస్తోంది. మరో 15 పంటలు క్షేత్ర



పరిశోధనలు , రైతులతో చర్చించిన తర్వాత దరఖాస్తు చేస్తామని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. +× ట్యాగ్లు అంతర్జాతీయ గుర్తింపును పెంచుతాయని, ఎగుమతి అవకాశాలు పెరుగుతాయని, నిజమైన ఉత్పత్తిదారులకు మాత్రమే ప్రయోజనం. అందుకే ఈ ప్రాజెక్టుకు ఆర్థికంగా మద్దతు ఇచ్చామని నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ కే. ఉదయ భాస్కర్ అన్నారు. చీూదీూ=ఱ-జిల్లా అభివృద్ధి మేనేజర్ ూ. ప్రవీణ్ కుమార్ బృందంతో ఉన్నారు. +× రక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న 7వ పసుపు రకం ఆర్మూర్ పసుపు. ఈరోడ్ మంజల్ (ఈరోడ్ పసుపు), వైగావ్ పసుపు, సాంగ్లి పసుపు, లకాడాంగ్ పసుపు, వాస్మత్ హల్ది (పసుపు) +× ట్యాగ్ మంజూరు చేయబడ్డాయి, అయితే ఈ 2025 జనవరిలో జార□ండ్లోని సెరైకేలా- ఖర్సావన్ జిల్లా నుండి దరఖాస్తు చేసుకున్న ఖర్సావన్ పసుపు ముందస్తు పరీక్షలో ఉంది. ఈ ప్రాజెక్టుకు నాయకత్వం వహించిన డాక్టర్ సైదయ్య మాట్లాడుతూ, ఇది +× రక్షణ స్వదేశీ పంటల సాగును ప్రోత్సహిస్తుందని, జీవవైవిధ్యాన్ని కాపాడటానికి సహాయపడుతుందని అన్నారు.

# అదే జోరు... అదే హోరు

## జూరాల వద్ద కొనసాగుతున్న వరద జోరు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం)మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి విడుదలవుతున్న జలాలు జూరాల గేట్లను దాటుకుని శ్రీశైలం ప్రాజెక్టులోకి పరుగులు పెడుతున్నాయి. గత వారం రోజుల నుంచి కృష్ణానదీకి వరద ప్రవాహం పెరుగుతుండటంతో ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాన్ని పరిగణలోకి తీసుకుని జూరాలకు అధికారులు ఎప్పటికప్పుడు నీటి విడుదలను సమీక్షించి దిగువకు విడుదల చేస్తున్నారు. శనివారం సాయంత్రానికి జూరాలకు 2,39,000 క్యూసెక్కులకు చేరుకుంది. దీంతో అధికారులు 31 గేట్లు తెరిచి 2,14,582 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 317.900 మీటర్ల స్థాయిలో 8.415 టీఎంసీలను నిల్వ చేసుకుని విద్యుదుత్పత్తి కోసం 28,734 క్యూసెక్కులు, నెట్టెంపాడుకు



750, భీమా లిఫ్ట్ కు 650 క్యూసెక్కులు, జూరాల ఎడమ కాలువకు 1030 క్యూసెక్కులు, కుడి కాలువకు 580 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వరద ప్రవాహం పెరుగుతుండడంతో నదీ పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## కేటీఆర్ గొంతు చించుకొని అరిచినా, బట్టలు విప్పుకున్నా

# బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరు

కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ బీఆర్ఎస్

కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్ కు లేదు

పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ 39 మంది ఎమ్మెల్యేలను చేర్చుకుంది

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం) కేటీఆర్ గొంతు చించుకొని అరిచినా, బట్టలు విప్పుకున్నా బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. శ్రీరంగం మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరని, రాజీనామాలు చేయమని చెబుతున్నారని, మీ హయాంలో నీతులు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని, ఉద్యమం పేరుతో రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్ కు ఉందా ? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు కేటిఆర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను చోరీ చేశారని కేటిఆర్ అంటుండు మేము కాంగ్రెస్ పార్టీలో చేరలేదు, బిఆర్ఎస్ లోనే ఉన్నామని ఎమ్మెల్యేలే చెప్తున్నారు. అలా అనడానికి కేటిఆర్ ఏలా అనగలుగుతున్నాడని అన్నారు. కేటీఆర్ మీ హయాంలో కోట్ల రూపాయలతో సంతలో పశువులగా 36మందిని మీరే కొన్నారు. అందుకే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదా..? పార్టీ ఫిరాయింపులపైన ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసినా జనం కన్నెత్తి కూడా చూడరు అన్నారు. కేటీఆర్ ఆరోజు మీరెందుకు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదు..? ముగ్గురు ఎంపీలు, 16 మంది ఎమ్మెల్సీలను మీ పార్టీలో చేర్చుకున్నప్పుడు నీకు ఈ సంగతులు తెలియవా..? పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ 39 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకుంది. ప్రజాస్వామ్యం ఖుని చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు మీరు కేటిఆర్, కేసీఆర్ కొడుకు కూతురు ని డిబార్ చేసారని ప్రజలు అనుకుంటున్నారు. రాష్ట్ర పరువు తీసింది నీ చెల్లె, నీ చెల్లెని డిబార్ ఎందుకు చేసావో ప్రజలకు చెప్పు కేటిఆర్. గ్రూప్1 పోస్ట్ కు 3కోట్లు తీసుకున్నారని వాళ్ళ తల్లిదండ్రుల ఉసురు పోసుకుండు కేటిఆర్. యూరియా కోరత దేశ వ్యాప్తంగా ఉన్నదని తెలిసి కూడా బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వం పై అబద్ధ ప్రచారం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో గెలుస్తుంది కేటిఆర్ గుర్తు పెట్టుకోవాలి. మొదటి ఐదు సంవత్సరాలు మీ హయాంలో మంత్రి వర్గంలో మహిళా మంత్రి లేదు అని, మీరు ఒక్క సంవత్సరంలోనే బాండ్ల రూపంలో 500 కోట్లు దోచుకున్నారు. కేటిఆర్! తల, తోక లేకుండా కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, ప్రాజెక్టు కమిషన్ల కోసమే కట్టారు. హరీష్ రావు కాళేశ్వరం పై విచారణ అపమని పిరికొడి లాగా కోర్టు చుట్టూ తిరుగుతుండు. బావ, బామ్మర్ది హరీష్ రావు, కేటిఆర్ ల చిన్న మెదడు చితికిందని, తుమ్మిడీ హట్టి ప్రణాళిక మొదలవలేదు హరీష్ రావు. అప్పుడే దోపిడీ అంటున్నారు. నీకు, నీ పార్టీకి ఇక బతుకు లేదు భవిష్యత్తు లేదు..మీ నాయన నువ్వు ఫెయిల్యూర్ మీ చెల్లె మాటలకు జవాబ్ చెప్పు. ఆడ పిల్ల మీద దాడి చేయకుండా ముందు మీ కుటుంబ పంచాయితీ ని పరిష్కరించుకో కేటిఆర్. అవినీతి చేసిన మిమ్ముల్ని ఫామ్ హౌస్ లో దాక్కున్నా, ఎలుక బొక్కలో దాక్కున్నా గుంజుకొచ్చి బొక్కల వేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని అన్నారు. కేటీఆర్ ఇంకా పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మేమే గెలుస్తాము అని, ఓట్ల చోరీ కన్నా ఎమ్మెల్యే చోరీ చాలా దుర్మార్గం, చాలా దారుణం అని అంటున్నారు. బీజేపీ - ఎన్నికల సంఘం చేపడుతున్న ఓట్ చోరీ పై "ఓటర్ అధికార్ యాత్ర" తో క్షేత్రస్థాయి పోరాటానికి దిగారు. ఓట్ చోరీ జరిగిందని రాహుల్ గాంధీ యువతను మేల్కొలుపుతున్నాడు. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తుందని, ఇటు ఎన్నికల కమిషన్, అటు బిజెపి చేస్తున్న మోసాలకు అడ్డుకట్ట పడేవరకు ఉద్యమం ఆగదు అని అన్నారు. మీరు రాష్ట్రాన్ని దోచుకుని, భ్రష్టు పట్టించినా సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాడిలో నడిపిస్తుండు అని, 2047 వరకు తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుండు అన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

### రవీంద్రనాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీకే అరుణ, వివిధ పార్టీల నాయకులు

### అన్ని దానాల్లోకెల్ల రక్తదానం మహాదానం: ఎంపీ. డీకే.అరుణ

కొత్తకోట, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం) ప్రధాని మోడీ బర్త్ డే సెలెబ్రేషన్స్ (సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ని రాహుల్ ఆస్పత్రి ఆవరణలో మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపీ. డీకే అరుణ ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ,డీకే అరుణ మాట్లాడుతూ... అన్ని దానాల్లో కెల్లా రక్తదానం మహాదానమని ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన యువకులకు బిజెపి కార్యకర్తలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము భరత్ భూషణ్,డా,,హరిన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దాబా శీను, శివకుమార్ రెడ్డి, కొమ్ము సురేష్, అమరేందర్ రెడ్డి, అమరేందర్ గౌడ్,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు కొత్తకోట మండలం కానాయిపల్లి స్వగ్రామంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల రవీంద్ర నాథ్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండల నాయకులు శాలువా తోసత్కరించి శుభ కాంక్షలు తెలియజేశారు. డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల సీనియర్ నాయకులు మూలమళ్ళ భీమ్ రెడ్డి, మాజీ డిసిసిబి డైరక్టర్ రావుల సురేందర్ నాథ్ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ మూలమల చంద్రశేకర్ రెడ్డి, మాజీ కోపరేటివ్ డైరెక్టర్ మూలమల్ల చక్రగిరి వర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర రెడ్డి, తాటి పాడు జనార్ధన్ రెడ్డి , పుచ్చల విష్ణు వర్ధన్ రెడ్డి, కాంట్రాక్టర్ పెబ్బేరు ఇటుకురి బుచ్చయ్య శెట్టి ,రిపోర్టర్ రమేష్ తదితరులు ఉన్నారు.



మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాతలకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న ఎంపి డీకే అరుణ



డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

# పంచశీల పాఠశాలలో బతుకమ్మ వేడుకలకు హాజరైన మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పంచశీల పాఠశాలలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ వేడుకలకు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు స్వయంగా తీరొక్క పూలతో చేసిన బతుకమ్మలు ఆకుట్టుకున్నాయని, పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ద్వారా చదువుకునే పిల్లలకు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన పెరిగిందని, ఇలాంటి వేడుకల ద్వారా పిల్లలు మన సంస్కృతికి మరింత దగ్గర అవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచశీల పాఠశాలల అధినేత శ్రీనివాస్,



ప్రధానోపాధ్యాయురాలు అనిత, మహిళా టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)

మానవుడి జీవితంతో ముడిపడి ఉన్న ప్రతి వస్తువును ఆరాధనగా చూసి ప్రేమించి పూజించడం మన వారస త్వానికి నిదర్శనం. అందుకే ఆకాశం,నీరు,గాలి, నిప్పు, భూమిలనుపంచభూతాలుగా పూజిస్తున్నాం. మనజీవన విధానం అంతా కూడా ప్రకృతితో మమేకమై ఉంది. ప్రకృతి ఆరాధన అన్నది భారతీయ సంస్కృతితో పెనవేసుకుని ఉంది. పుట్టలను,చెట్లను, పూలను పూజించే గొప్పతనం మనది. దేవీ నవరాత్రులు, బతుకమ్మ పండగలు ఈ కోవలోకే వస్తాయి. ప్రకృతిని పూజించే మహత్తరమైన వేదికలు ఇవి. ఆదివారం నుంచి బతుకమ్మ ఉత్సవాలు, సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ రెండూ కూడా అమ్మవారిని పూజించే పండుగలే. తెలంగాణలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకతే వేరు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. తెలంగాణ లోగిళ్లలో కులాలకు అతీతంగా బతుకమ్మను పెద్ద ఎత్తున ఆడుతారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు, నవరాత్రుల దేవీ పూజలతో అంతటా సందడి కనిపించనుంది. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించు కొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. బతుకమ్మగా పిలిచే గౌరమ్మ అయినా, దేవీరూపాలలోని పదుగురు అమ్మలయిన లలితాదేవి, అన్నపూర్ణ, రాజరాజేశ్వరి, పార్వతి, మహాలక్ష్మి, గాయత్రి, సరస్వతి, దుర్గ, మహిషాసురమర్ధని, అపరాజితాదేవి అందరూ పరాశక్తికి చెందిన ప్రధాన, ఉపప్రధాన, అంశాత్మక స్వరూపాలేనని మన పురాణాలు చెబుతున్నాయి. భూమివిరీది మట్టి, చెట్టు, నీరు, నిప్పులలోనే కాదు, గ్రామగ్రామాన వెలసిన ఎల్లమ్మ, బాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మలు.. వంటి అమ్మలంతా ఆమెకు ప్రతీకలు, ప్రతిరూపాలే. ఇంతేనా, సమస్త సృష్టికే ఆమెనే మూలం.మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. జాతి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయ వైభవానికి ఈ ఉత్సవాలు ఉపకరిస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. సంఘంలో క్రమశిక్షణకు, వ్యక్తుల ఆధ్యాత్మిక సరళికి ఇవి దోహదం చేస్తున్నాయి. ఈ పరంపర లోకే ఆశ్వయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు కూడా వస్తాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. ప్రాణశక్తి, ప్రాణధాత్రి, ప్రాణేశ్వరి అనే ఆదిశక్తి నామాలకు ప్రతిబింబం. బతుకమ్మ అంటే బతుకునివ్వడంతో పాటు, సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు.



# ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన

### ఆచరణ అమోఘం ప్రజా సంక్షేమంలో నూతన అధ్యాయంగా నిలిచింది

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్నది ప్రజా ప్రభుత్వమని నిరంతరం ప్రజలకు అందుబాటులో అండగా ఉ ంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ లో సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఇద్దరు లబ్ధిదారులకు రమేష్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు .సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇవ్వడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త సాంప్రదాయానికి నాంది పలికింది అన్నారు. మూతపడిన ఐడియల్ కంపెనీ ఎన్నో ఏళ్లుగా వాటర్ వర్క్స్ కు సుమారు రూ.40 కోట్లు బాకీ పడింది. ఈ కారణంతో కంపెనీలో పనిచేసి రిటైర్ అయిన 170 కుటుంబాలకు వాటర్ వర్క్స్ సంస్థ నీటి సరఫరాను నిలిపివేసింది. సదరు బాధితులు రమేష్ కి సమస్యను విన్నవించడంతో ఆయన వాటర్ వర్క్స్ యాజమాన్యంతో మాట్లాడి వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో వారు రమేష్ కి, వాటర్ వర్క్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కుక్కల రమేష్, అరుణ్, మధు, నర్సింగరావు, శివా చౌదరి, రాజేందర్, జ్యోతి, రజిని తదితరులు పాల్గొన్నారు.

# నేడు బాలానగర్‌లో అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాలు

### మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

### బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)ప్రతి యేటా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా నేడు సాయంత్రం 6:00 గంటల నుండి బాలానగర్ దుర్గామాత గుడి ఎదురు రోడ్డు వద్ద బతుకమ్మ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విచ్చేయుచున్నారు. కావున స్థానిక నాయకులు, కాలనీ, బస్తీల అసోసియేషన్ సభ్యులు, ఆడపడుచులు అందరూ తమ తమ బతుకమ్మలతో భారీ సంఖ్యలో పాల్గొని ఎంగిలిపూల బతుకమ్మ ను విజయవంతం చేయాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.





# వైభవంగా దూద్ బౌలిలో బతుకమ్మ ఉత్సవాలు

చార్మినార్.సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం) పాతబస్తీ దూద్ బౌలిలోని ఆశ్రిత హోమ్ లో శనివారం వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి.అంతకు ముందు హోంలో సిబిసిపి కార్యక్రమం జరిగింది.బీద ప్రజలకు రేషన్ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో దూద్ బౌలి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత. ప్రోగ్రామ్ మేనేజర్ వి.పర్వతాలు.ఇంచార్జ్ శిరీష, ప్రతినిధులు మాధవి,శేఖర్, రామస్వామి, అనిత,శివమ్మ,బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్‌లో సీటు సంపాదించిన రాజోజు సాయి దీపిక



బుద్వేల్, సెప్టెంబరు 20 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ మణిక్యమ్మ కాలనీ కి చెందిన రాజోజు సాయి దీపిక మెడిసిన్ లో సీటు సంపాదించింది. ఆమె తల్లి తండ్రులు భాగ్యలక్ష్మి శ్రీనివాస్ చారి లు రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ లో 10వ తరగతి వరకు చదువుకున్న సాయి దీపిక ఇంటర్ ప్రైవేటు గా చదివింది. ఎం బీ బీ ఎస్ లో ఫ్రీ సీటు సంపాదించింది. ఆమెను మాణిక్యమ కాలనీ ప్రజలు, ఆదర్శ విద్యాలయ కరస్పాండెంట్ జి శరవన్ కుమార్ , ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు వై శ్రీధర్, ఈ వేణు గోపాల్ లు అభినందించారు.

# 23న మేడారానికి సీఎం

మొదటి పేజీ తరువాయి...

సంప్రదాయాలను తూచా తప్పకుండా గౌరవించాలని సీఎం అధికారులకు ఆదేశించారు. గిరిజన సంప్రదాయం ఉ ట్టిపడేలా స్వాగత తోరణం డిజైన్లు ఉండాలని, ఆలయం పరిసర ప్రాంతాల్లో ఆ ప్రాంత సంప్రదాయ వృక్షాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. అయితే 23న సోమవారం సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు కూడా మేడారం వెళ్లనున్నారు. అక్కడి వెళ్లిన తర్వాత మేడారం జాతర పనులపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఇప్పటికే స్పెషల్ పార్టీ పోలీసులు, గ్రేహౌండ్స్ దళాలు దట్టమైన అటవీ ప్రాంతం జల్లెడ పడుతుండగా, జిల్లా పోలీస్ యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. అయితే ఈ నెల 16నే సీఎం రేవంత్ మేడారంలో పర్యటించాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల పర్యటన వాయిదా పడింది. తాజాగా శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో ఈ నెల 23న మేడారం వెళ్లేందుకు సీఎం షెడ్యూల్ ఖరారైంది.

# భారతీయ టెక్ కంపెనీలకు నష్టం

హైదరాబాద్, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం)

హెచ్-1బీ వీసా రుసుమును పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెలువరించిన ఉత్తర్వులపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఈ ఉ త్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయని విమర్శించారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని ప్రశ్నించారు. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాలతో సంబంధాల విషయంలో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలతో మోదీ వైఖరి సరిగా లేదని విమర్శించారు. అమెరికాలోని టెక్ కంపెనీలు కూడా ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. ట్రంప్ నిర్ణయంపై కేంద్రం నుంచి దౌత్య చర్యలు లేవని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్ద ఎత్తున ప్రభావం ఉందని అన్నారు. ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూరీతపడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. విదేశాల నుంచి వచ్చే రెమిటెన్స్ తగ్గితే భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుందని అన్నారు. హెచ్-1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికంగా ఉన్నారని వివరించారు.



# కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

మొదటి పేజీ తరువాయి...

సంప్రదించలేదని తేల్చిచెప్పారు. హరీశ్ రావుతో విభేదాలపై స్పందిస్తూ.. కాళేశ్వరం అంశంలో తప్ప హరీశ్ రావుపై తనకెలాంటి కోపంలేదన్నారు. నీటిపారుదల శాఖలో ఫైళ్లు నేరుగా ముఖ్యమంత్రి వద్దకే వెళుతున్నాయని 2016లోనే తాను కేటీఆర్ కు సూచించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ, హరీశ్‌రావు, సంతోష్ సోషల్ మీడియాలు తనపై చేస్తున్న దాడిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కాగా, ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకలకు తాను హాజరవుతానని కవిత తెలిపారు.

### ఆల్మట్టి విషయంలో సుప్రీంకు వెళతాం..

ఆల్మట్టి ఆనకట్ట పెంపు విషయంలో కర్ణాటక ప్రభుత్వ తీరుపై కవిత మండిపడ్డారు. సుప్రీంకోర్టు స్టే విధించినా అక్కడి సర్కారు లెక్కచేయడంలేదని విమర్శించారు. కర్ణాటకను అడ్డుకోకుంటే కృష్ణా నదిలో నీటి చుక్క కూడా మిగలదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టిపై వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. లేదంటే జాగృతి తరఫున తామే అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని ప్రభుత్వాన్ని కవిత హెచ్చరించారు.

# ఇదీ బహుజనులపై దాడి

## ప్రోటోకాల్ వివాదంలోపై జిల్లా అదనపు కలెక్టర్ సీసీ, పోలీస్ కానిస్టేబుల్ సస్పెండ్

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం) ప్రభుత్వ కార్యక్రమాలో పాల్గొనే బహుజనులను సభావేధిక సాక్షిగా ప్రోటోకాల్ పాటించక అవమానాలకు గురిచేయడటం బడుగు బలహీన వర్గాల మీద దాడి చేయడమే అని, అధికార పార్టీ ప్రజాప్రతినిధులను అధికారులు గౌరివించకుండా ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీల్లి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప, బహుజన సామాజికవర్గం నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 17న కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా ప్రజాప్రతినిధుల పట్ల ప్రోటోకాల్ పాటించక అగౌరవపరిచిన అధికారుల తీరును నిరసిస్తూ శనివారం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ,బీసి సామాజిక వర్గం నేతలు ప్రోటోకాల్ పాటించని అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేయాలని జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ (ఐడీఓసీ) ముందు ధర్నా చేశారు. వీరి ధర్నాకు కాంగ్రెస్ పార్టీకి చెందిన బహుజన సామాజిక వర్గం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్, నాయకులు మాట్లాడుతూ...ఈనెల 17న జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వేడుకలకు ఢిల్లీ అధికార ప్రతినిధి ఎ.పి. జితేందర్ రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్, గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు పాల్గొనడం జరిగిందన్నారు, ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీల్లి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డప్పలను సభావేధిక పైకి పిలువక, గద్వాల్ వ్యవసాయ మార్కెట్ యార్డు ను అహ్వానించడంతో ఆగ్రహించిన వారు జిల్లా అధికారులు ప్రోటాకాల్ ఎందుకు పాటించడం లేదని నిలదీయడంతో అక్కడ ఉన్న అధికారులు వేధిక మీదకు రానివ్వకుండా అడ్డగించారని అవేధన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కనుసన్నాలలో కలెక్టరేట్ అధికారులు పని చేస్తున్నారని ఆరోపించారు. అధికారుల తప్పిదాలను ఎండగట్టాల్సిన స్థానిక ఎమ్మెల్యే వారికి వత్తాసు పలుకుతూ అధికార పార్టీ ప్రజాప్రతినిధులను అవమానించేలా ప్రోత్సహిస్తున్నారని




ఆరోపించారు. ప్రోటోకాల్‌ను పాటించడంలో నిర్లక్ష్యం చూపిన జిల్లా కలెక్టరేట్ అధికారులు, గద్వాల్ పోలీసులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రోటోకాల్ పాటించని అధికారుల సస్పెన్షన్ కాపీ తనకు అందే వరకు నిరసన కొనసాగిస్తానని వారు చెప్పారు. ఈ విషయంలో కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుని సభ్యుల గౌరవాన్ని కాపాడాలని కోరారు.

### అడిషినల్ కలెక్టర్ సీసీ సస్పెండ్

ఈనెల 17న ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో ప్రోటోకాల్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా ప్రోటోకాల్ నిబంధనలు అమలు పరచడంలో విఫలమైన జిల్లా అదనపు కలెక్టర్ సీసీ రాఘవేంద్ర గౌడ్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో విధిగా ప్రోటోకాల్ నిబంధనలు పాటించాలని సూచించారు. అదే విధంగా వేదిక మీదకి వెళ్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్, అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ ను అడ్డుకునే ప్రయత్నం చేసినందుకు అక్కడే విధులు నిర్వహిస్తున్న కేటిదొడ్డి పోలీస్ కానిస్టేబుల్ మల్లేష్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.

## వైద్య కోర్స్ సీటు సాధించిన శేషంపల్లి గ్రామ విద్యార్థిని ఎస్ అనన్య రెడ్డి

### గ్రామం నుండి మొట్టమొదటిసారిగా మెడిసిన్ లో సీట్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు


S.ANANYA

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామానికి చెందిన హనుమంతు రెడ్డి మనుమరాలు సంజీవరెడ్డి రాధ దంపతుల కుమార్తె ఎస్ అనన్య ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు సాధించి మహబూబ నగర్ జిల్లా మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. గ్రామం నుండి విద్యార్థినీ అనన్య మొట్టమొదటి సారిగా మెడిసిన్ లో ఎంబిబీఎస్ సీట్ సాధించడం పట్ల కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన అనన్య తాత పటేల్ బ్రదర్స్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన గద్వాల పట్టణానికి చెందిన బి.సిద్ధార్థ్



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం) గద్వాల పట్టణ కేంద్రంలోని గంజిపేట కాలని కి చెందిన గణేష్ తనయుడు బి. సిద్దార్థ్ ప్రభుత్వ కోటాలో ఎంబిబిఎస్ సీట్ సాధించారు. కాలనీలో మొట్టమొదటిసారిగా గాంధీ మెడిసిన్ కళాశాలలో సీట్ సాధించడం పట్ల కాలనివాసులు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో గద్వాల్ పట్టణంలోని గంజిపేట్ కు చెందిన గణేష్ తనయుడు బి. సిద్దార్థ్ ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు ఎస్ సి కేటగిరి లో సాధించి గాంధీ మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు.ఈ సందర్భంగా విద్యార్థి బి. సిద్దార్థ్ మాట్లాడుతూ....తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని కష్టపడి చదివి ఈ విధంగా మెడిసిన్ లో సీటు రావడం పట్ల ఆనందంగా ఉందని అన్నారు.భవిష్యత్తులో పేద ప్రజలకు సేవ చేయడం నా లక్ష్యమని అన్నారు.అదేవిధంగా కాలని నుండి విద్యార్థి బి.సిద్దార్థ మొట్టమొదటి సారిగా మెడిసిన్ లో ఎంబిబీఎస్ సీట్ సాధించడం పట్ల కలని వాసులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.




## జిల్లాలో అంబరానంటిన బతుకమ్మ సంబురాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం)తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతికకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సంబురాలు ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలు, గ్రామాలలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, జూనియర్, డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల ఆట స్థలంలో బతుకమ్మ వృత్తాకారంలో బతుకమ్మ ఆటను ఆడి చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ నిర్వహిందిన ముందస్తు బతుకమ్మ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి పాల్గొన్నారు. విద్యార్థినీలు, మహిళ ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా బండ్ల జ్యోతి హారజై మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ రాష్ట్రం నిలయమైందన్నారు. రంగురంగుల పూలను దేవతగా కొలిచి పువ్వులనే బతుకమ్మగా పేర్చి గౌరమ్మను పెట్టి మన తెలంగాణలో దేవతగా కొలిచే బతుకమ్మ సంబరాలు నిర్వహించడం మన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాడెంట్ పత్తి శ్రీధర్, డైరెక్టర్ హరిత, ప్రిన్సిపల్ ఏవి రత్నం, ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాబు నాయుడు, గౌరవాధ్యక్షుడు బీచుపల్లి, ప్రదీప్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## జనగామ ఏఎస్పి పండరి చేతన్ నితిన్ ఆధ్వర్యంలో అకస్మాత్తు వాహనాల తనిఖీ

జనగామ, సెప్టెంబర్ 20 ( నమస్తే ఉదయం):జనగామ ఏఎస్పి పండరి చేతన్ నితిన్ ఆధ్వర్యంలో అకస్మాత్తు శనివారం జనగామ పట్టణం లో అకస్మాత్తు వాహనాల తనిఖీ చేసారు. ఈ తనిఖీలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు 18, డ్రంక్ అండ్ డ్రైవ్ లు 12 కేసులు నమోదు చేసారు.ఈ సందర్బంగా ఏఎస్పి పండరి చేతన్ నితిన్ మాట్లాడుతూ వాహనదారులు నెంబర్ ప్లేట్ లేకుండా, మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ తనిఖీల లో నర్మెట్ట సీఐ , నర్మెట ఎస్సై నగేష్, జనగామ ఎస్ఐలు , రాజన్ బాబు,భరత్, చెన్నకేశవులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఏకశిలా పబ్లిక్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

## ఏకశిలా పబ్లిక్ స్కూల్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

జనగామ, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం):జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాదు రోడ్ లో ఏకశిలా పబ్లిక్ స్కూల్ .ప్రిన్సిపాల్ సి ఇందిరా, సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, మహిళా ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో.బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ సి.ఇందిరా వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడ పడు చులు జరుపుకునే అతి ముఖ్యమైన పండగ బతుకమ్మని మన సంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ చరిత్రకు బతుకమ్మ పండుగన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్, ఉపాద్యాయులు. విద్యార్థులు పాల్గోన్నారు.


ఆక్సిడెంట్ స్థలంలోనే బాధితుడి తలకు కుట్లు వేస్తున్న డాక్టర్ అభిలాష్, డాక్టర్ బిక్షపతి

## రెండు ద్విచక్రవాహనాలు డీ ఇద్దరికీ తీవ్ర గాయాలు

### మానవత్వం చాటుకున్న డాక్టర్ మాచర్ల బృందం

### అందరు తప్పకుండ ఫస్ట్ ఎయిడ్ కిట్ లను దగ్గర పెట్టుకోవాలి, హెల్మెట్ వాడాలి

### డాక్టర్ మాచర్ల బిక్షపతి

జనగామ, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం): జిల్లా లోని లింగాలఘంపురం మండలం, నెల్లుట్ల ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పైన శనివారం మధ్యాహ్నం 3గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనాలు నడుపుతున్న ఇద్దరు తీవ్రంగా గాయపడి, ఫ్లైఓవర్ రోడ్డు పైన పడి ఉన్నారు. అదేసమయంలో డాక్టర్ కల్నాల్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ అభిలాష్ బృందం జనగామ నుండి తిరుమలగిరి వెళుతున్న క్రమంలో ఆక్సిడెంట్ జరిగిన ప్రాంతంలో బాధితులకు ప్రధమ చికిత్స అందించారు. ఒకరికి తల పగిలి తీవ్ర రక్త శ్రవం జరుగుతుంటే, అక్కడే తమ వద్ద ఉన్న ఫస్ట్ ఎయిడ్ కిట్ తెచ్చి తలకు డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ అభిలాష్ కుట్లు వేశారు. బాధితులను అంబులెన్స్ ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలించారు.దింతో అక్కడ గుమికూడిన జనాలు డాక్టర్స్ మానవత్వం ను చాటుకున్నరన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ కార్లు, ద్విచక్ర వాహనదారులు తప్పకుండ ఫస్ట్ ఎయిడ్ కిట్టులను తమ వద్ద పెట్టుకోవాలని, అలాగే హెల్మెంట్ లను తప్పకుండ ధరించాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.అలాగే ప్రమాదం జరిగిన వెంటనే ప్రమాద బాధితులకు నీరునివ్వడం గాని మీ దగ్గర ఉన్న పాత గుడ్డలను ప్రమాద ప్లేసులలో పెట్టడం గాని చేయవద్దని, నిపుణుల దగ్గరికి తీసుకువెళ్లాలని చెప్పారు. ఈ ప్రమాద ఘటనలో లింగాల ఘనపూర్ ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ హెల్మెట్ పెట్టుకోనుంటే తలకు ప్రమాదం జరగకుండా ఉండేదన్నారు కావున వాహనదారులు అందరూ తప్పకుండా హెల్మెట్లు ధరించాలని ఈ సందర్భంగా కోరారు.


కవి డాక్టర్ సదానందంకు సన్మానం

## అక్షర సేవా పురస్కార గ్రహీత డాక్టర్ వేముల సదానందంకు కవులు కళాకారుల ఐక్యవేదిక సన్మానం

జనగామ, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం): ఇటీవల జనగామ ఉత్తమ ఉపాద్యాయుల అవార్డునుఅక్షర సేవా పురస్కారాన్ని స్వీకరించిన ఉపాద్యాయులు, కవి డాక్టర్ వేముల సదానందంను శనివారం జనగామ పట్టణం లోని జ్యోతి నగర్ లో కవులు కళాకారుల ఐక్యవేదిక ఘన సన్మానించింది. ఐక్యవేదిక బాధ్యులు పలువురు మాట్లాడుతూ కళా, సాహితి, విద్యారంగంలో విశేషమైన సేవలు అందిస్తూ ఉత్తమ సేవాసుగుణం కలిగిన సదానందం అభినంద నీయులని అన్నారు. సదానందం సేవాతత్పరతను నెల్లుట్ల పౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లుట్ల రవీందర్ రావు గుర్తించి అక్షర సేవా పురస్కారంతో సత్కరించడం హర్షదాయకమన్నారు. ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థ కార్యక్రమాల్లో చక్కని గాత్రంతో అర్థవంతమైన వ్యాఖ్యానం చేయడంలో సదానందం దిట్ట అని కొనియాడారు. ఇలాంటి పురస్కారాలు మరిన్ని సాధించాలని కోరారు.


యూరియా నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

## జిల్లా సాగుకు సరిపడా యూరియా సరఫరా

### ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం): రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో యూరియా నిల్వలను సమృద్ధిగా సమకూర్చినట్లు ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు .ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల సమన్వయంతో అన్ని మండలాల్లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు మండల వారీ యూరియా లభ్యత (20.09.2025 నాటికి) ఘనపూర్ డివిజన్ - 120 మెట్రిక్ టన్స్, రఘునాథపల్లి - 34 మెట్రిక్ టన్స్, లింగాలఘనపూర్ - 27 మెట్రి టాన్స్, జాఫర్‌గడ్ - 20 మెట్రిక్ టన్స్ ఘనపూర్ స్టేషన్ - 20 మెట్రిక్ టన్స్,చిల్పూర్ - 20 మెట్రిక్ టన్స్, పాలకుర్తి డివిజన్ - 100 మెట్రిక్ టన్స్, పాలకుర్తి - 40 మెట్రిక్ టన్స్,దేవరుప్పుల - 25 మెట్రిక్ టన్స్, కోడకండ్ల - 35 మెట్రిక్ టన్స్, జనగామ డివిజన్ - 60 మెట్రిక్ టన్స్,తరిగొప్పుల - 10 మెట్రిక్ టన్స్, నర్మెట్ట - 15 మెట్రిక్ టన్స్, బచ్చన్నపేట - 15 మెట్రిక్ టన్స్, జనగామ - 20 మెట్రిక్ టన్స్, ప్రభుత్వ సంస్థల ద్వారా అందుబాటులో ఉన్న యూరియా: 280 మెట్రిక్ టన్స్ అదనంగా, ప్రైవేట్ రీటైల్ దుకాణాలలో 200 మెట్రిక్ టన్స్ యూరియా లభ్యంగా ఉందన్నారు..నేటికీ ఎన్ఎఫ్ఎల్ కంపెనీ నుండి 500 మెట్రిక్ టన్స్ యూరియా రేక్ చేరుకోనుందన్నారు. ఈ విధంగా, ప్రభుత్వ, ప్రైవేట్ నిల్వలను కలిపి జిల్లాలో మొత్తం 1000 మెట్రిక్ టన్నులకుపైగా యూరియా నిల్వలు నేటికీ అందుబాటులోకి రానున్నాయన్నారు. ప్రతి మండలానికి తగిన కోటా కేటాయించామని....రైతులు తమకు కేటాయించిన ప్రభుత్వ పాక్స్, హకా, మార్కుఫెడ్, ఆగ్రోస్, ఎఫ్పిసిఎల్ వంటి సంస్థల ద్వారా లేదా ప్రైవేట్ రీటైల్ షాపుల ద్వారా యూరియా పొందవచ్చన్నారు. జిల్లా రైతులు ప్రశాంతంగా సాగు పనులను కొనసాగించవచ్చని... వ్యవసాయ శాఖ అధికారులు, మండల స్థాయి సిబ్బంది, సహకార సంఘాలు సమన్వయంతో పని చేయాలన్నారు జిల్లాలో యూరియా కొరతకు ఎట్టి పరిస్థితు ల్లోనూ అవకాశం లేదని...రైతులు ఆందోళనకు గురి కాకుండా సాగు పనులు చేసుకోవచ్చన్నారు




## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థుల అభినంధన

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20 (నమస్తే ఉదయం) పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను గద్వాల రూరల్ ఎస్ఐ స్వాతి అభినందించారు. శనివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో గద్వాల మండలంలోని అనంతపురం జెడ్పీహెచ్ ఎస్ లో పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించి, ఉత్తమ విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ స్వాతి మాట్లాడుతూ విద్యార్థులతో తల్లిదండ్రులు, గురువులు, జన్మనిచ్చిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఒక లక్ష్యంగా పెట్టుకొని ఇష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు సొంతమవుతుందని చెప్పారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి మరియు సైబర్ నేరాలకు పాల్పడకుండా తమ యొక్క జీవితాన్ని సక్రమమైన మార్గంలో నడుస్తూ మంచి స్థాయిలో స్థిరపడాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఎస్ ఎఫ్ డి జిల్లా కన్వీనర్ నరేష్, గద్వాల ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఏబీవీపీ గద్వాల నగర కార్యదర్శి నరేష్, పాఠశాల హెడ్ మాస్టర్ , ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గుండిమి రఘువంశి,సోషల్ మీడియా ఇంచార్జ్ సురేష్, సాయి హర్ష, జూనియర్ కళాశాల కార్యదర్శి సూర్య తేజ, రాజు, పవన్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## సీనియర్ మెన్ ఫుట్ బాల్ జిల్లా జట్టు ఎంపిక

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20( నమస్తే ఉదయం) ఈనెల 25 నుండి 28 వరకు మహబూబ్ నగర్ నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు సీనియర్ పురుషుల జిల్లా ఫుట్‌బాల్ జట్టును శనివారం జోగులాంబ గద్వాల్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమనాద్రి స్టేడియంలో సెలక్షన్స్ నిర్వహించారు. జిల్లాలో వివిధ మండలాల నుండి సుమారు 30 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ ఎంపికలలో నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారకి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు బండల వెంకట్ రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటేరి విజయ్ కుమార్, శివ, నాగరాజు, గోవర్ధనరెడ్డి, పాండు, చక్రధర్ లు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో బతుకమ్మ సంబరాలు







రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హైస్కూల్‌లో జరిగిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న విద్యార్థినులు

బుద్వేల్, సెప్టెంబరు 20 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాలలకు ఆదివారం నుంచి సెలవులు ఉండటంతో శనివారం బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ వేడుకలలో తహసీల్దార్ బొమ్మ రాములు, డిప్యూటీ తహసీల్దార్ క్రాంతికుమార్, ఆర్ఐ లు సరిత, సునీతారెడ్డి, ప్రతిభ, లక్ష్మీ, మౌనిక, క్రిష్ణవేణి, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి, సిబ్బంది సాంబరాజు, అనంద్, శంషుద్దీన్, సురేందర్ లు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ లో....**

రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ ఆద్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జి.శరవణ్ కుమార్. జి.కళ్యాణి ల అధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో పాఠశాల కు చెందిన విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయినీలు అడి పాడారు. హరి హర క్షేత్రం మైదానంలో బతుకమ్మ ఆటలతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. రాంబాబు యాదవ్, ఉపాధ్యాయినీలు హేమ, శ్రీదేవీ, మహాలక్ష్మీ, అనిత, రేష్మ ఠాకూర్, మంజుల, నాగశ్రీ, తులసీ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో....

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలపై చర్యలు తీసుకోవాలి



అంబియన్స్ ఫోర్ట్ గేటెడ్ కమ్యూనిటీ లో నిర్మిస్తున్న బహుళ అంతస్తు భవనాలు

బుద్వేల్, సెప్టెంబరు 20 (నమస్తే ఉదయం) : అత్తాపూర్ అంబియెన్స్ ఫోర్ట్ గేటెడ్ కమ్యూనిటీ లో నిబంధనలకు విరుద్దంగా నిర్మిస్తున్న భవనాలపై చర్యలు తీసుకోవాలని ఆ కాలనీ సంక్షేమ సభ్యులు శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. గేటేడ్ కమ్యూనిటీ లో అనుమతులు తీసుకుని భవనాలు నిర్మించడం జరిగిందని, ఆ భవనాలలో ప్రస్తుతం ఒకరిద్దరు నిబందనలను అతిక్రమించి బహుళ అంతస్థ భవనాలు నిర్మిస్తున్నారన్నారు. దీని వల్ల కాలుష్యం పెరగడం, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు దెబ్బదినడం, పార్కింగ్ సమస్యలు ఏర్పడటం లాంటివి జరుగుతాయన్నారు. వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. అంబియెన్స్ పోర్డ్ కాలనీలో అధికారులు పర్యటించి మెజారిటీ ప్రజలకు ఇబ్బందులు కలిగించే విదంగా ఉన్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులను కలసి వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఎం.జగన్నాథరావు, కావ్య, ఎం.ఆరుణ్, అక్షయ్, నరేందర్, విజయ్ కుమార్ తదితరులున్నారు.



రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

## రాజేంద్రనగర్‌లో స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు

బుద్వేల్, సెప్టెంబరు 20 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో శనివారం బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్, ఎస్సీ మోర్చా నాయకుడు పి.రవీందర్, బండారి బాలక్రిష్ణ ల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిం చారు. పరిసరాలను శుభ్రం చేసి స్థానికులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన వేడుకల సందర్భం గా రాజేంద్రనగర్ డివిజన్ లో అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు వై.శ్రీధర్, మేకల వనితా దామోదర్ రెడ్డి, జి.బాబురావు, ఎస్ వాసు, హరికిషన్ జీ, ఎస్. రాజశేఖర్ రెడ్డి, యు.పవన్ రాజ్ , మల్లేశ్ చారి, సరితారెడ్డి, పద్మావతి, స్వామి, రవి, పుస్తకాల వంశీ, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల బస్తీ బాట

రాజేంద్రనగర్ , సెప్టెంబరు 20 (నమస్తే ఉదయం) : విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిసు బిన్న బస్తీ బాట కార్యక్రమాలకు అనూహ్య స్పందన లభిస్తుందని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ఈ డి.శ్రీరామ్మోహన్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్, శాస్త్రీపురం విద్యుత్ సెక్షన్ పరిధిలో గల ప్రాంతాలైన ఆఫ్కో కాలనీ, రిజ్వాన్ కాలనీలో ఆయన డివిజనల్ ఇంజనీరు పి.రత్నాకర్ రావు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఈశ్వర్ ప్రసాద్, అసిస్టెంటు ఇంజనీర్లు రమీదర్, సుధాకర్ బాబు లతో కలసి పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇసు బిన్నామన్నారు. విద్యుత్ శాఖ నిరంతరం ప్రజల సేవ లో నిమగ్నమై ఉంటుందన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.



ఆఫ్కో కాలనీ లో...



రిజ్వాన్ కాలనీ లో పర్యటిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

## ఆరాంఘర్ గ్రామీణ బస్ స్టాప్ వద్ద ఉన్న దుకాణాలను తొలగించవద్దు : ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

బుద్వేల్, సెప్టెంబరు 20 (నమస్తే ఉదయం) : ఆరాంఘర్ చౌరస్తాలో రూరల్ బస్ స్టాప్ వద్ద చిన్న చిన్న దుకాణాలు వేసుకుని జీవిస్తున్న వారిని అధికారులు ఇబ్బందులు పెట్టవద్దని రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. రూరల్ బస్ స్టాప్ లో దుకాణాలను తొలగించడానికి రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వెళ్లగా దుకాణదారులందరు శనివారం ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ వద్దకు వెళ్లి తమ దుకాణాలు పోకుండ చూడాలని ప్రాదేయపడ్డారు. అవసరమైతే వెనుకాలకు దుకాణాలు పెట్టుకుంటామని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆరాంఘర్ చౌరస్తాలో గల రూరల్ బస్ స్టాఫ్ వద్దకు డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి , ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సీహెచ్ రాజు లను పిలిపించి చిన్న చిన్న దుకాణాలు వేసుకుని కుటు ంబాలను పోషిస్తున్న వారిని ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. ప్రయాణికులకు అహార వస్తువులు, మంచినీళ్లు కావాలన్నా దుకాణాలు ఉ ండాల్సిందేనన్నారు. అవసరమైతే బస్సులు వచ్చినప్పుడు ఇబ్బందులు కలుగకుండ దుకాణాలను దూరంగా పెట్టుకోవాలని సూచిస్తే మంచిదన్నారు. దుకాణదారులు సైతం బస్ స్టాప్ కు దూరంగా తమ దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బస్సులకు అడ్డుగా, ప్రయాణికులకు ఇబ్బందులు కలిగే విదంగా దుకాణదారులు ఉండకూడదన్నారు.



ఆరాంఘర్ చౌరస్తాలో పర్యటిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, అధికారులు



దుకాణ దారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



## సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### బతుకమ్మ ఆడిన ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు

వనస్థలిపురం, సెప్టెంబర్ 20(నమస్తే ఉదయం) నగర శివారు సాహెబ్ నగర్ లో ఎన్ బి వై బి వై ఎన్ వి ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలలో యూత్ ఫర్ సేవా వారి ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ కొరకు ప్రిపేర్ కావడానికి 20 టెస్ట్ పేపర్ బుక్ లైట్స్ , మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వి దినేష్ మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. భవిష్యత్ తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడానికి బతుకమ్మ వేడుకలు ఎంతో దోహదపడ తాయన్నారు. ఈ ఏడాది గత ఏడాది కన్నా ఎక్కువ మందికి స్కాలర్షిప్ వచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించి విద్యార్థులను తీర్చి దిద్దుతామన్నారు. ఈ సందర్భంగా యూత్ ఫర్ సేవ ప్రతినిధులకు ప్రధానోపాధ్యాయులు దినేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.





కార్డెన్ సెర్చ్‌లో పాల్గొన్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ కె ఎస్ రావు



స్వాదీనం చేసుకున్న ఆటోలు

## హసన్ నగర్‌లో పోలీసుల కార్డెన్ సెర్చ్

బుద్వేల్, సెప్టెంబరు 20 (నమస్తే ఉదయం): నేరాల నియంత్రణకు హసన్ నగర్ పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించినట్లు రాజేంద్రనగర్ డీసీపీ చిం తమనేని శ్రీనివాస్ తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6 గంటలకు అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్ నగర్, ఇం ద్రానగర్ ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ ను నిర్వహించామన్నారు. ఈ కార్డెన్ సెర్చ్ లో 300 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారన్నారు. 12 సెర్చ్ టీమ్లతో పాటు ఐదు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని కుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో 55 ద్విచక్ర వాహనాలు తనిఖీలు చేయగా వాటిలో సరైన పత్రాలు లేని వాహనాలు 16 ఉన్నాయని, నెంబర్ ప్లేటు సరిగ్గా లేకుండ 35 వాహనాలు ఉ న్నాయన్నారు. సరైన పత్రాలు లేని ఆరు ఆటోలు, డ్రైవింగ్ లైసెన్సు లు లేకుండ వాహనాలు నడుపుతున్న 9వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. రెండు బెలు షాపులలో దాడులు నిర్వహించి మద్యం సీజ్ చేశామన్నారు. రెండు హుక్కా సెంటర్లు, గ్యాస్ రిఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు చేయడం జరిగిందన్నారు. 475 మంది ఆధార్ కార్డులను పరిశీలిం చగా వారిలో 27 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉ ంటున్నారని గుర్తించడం జరిగిం దన్నారు. ఆరుగురు రౌడీ షీటర్ల ఇళ్లలోకి వెళ్లి సత్ప్రవర్తన తో మెలగాలని సూచించారు. రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్ వంటివి ఎవరైన సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కు గాను, సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ కు గాని సమాచారం అందించాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్డెన్ సెర్చ్ లో అదనపు డీసీపీ కెఎస్ రావు, ఏసీపీ తుల శ్రీనివాస్, సీఐ లు నాగేశ్వర్ రావు. క్యాస్ట్రో రెడ్డి, నరేందర్ లు డీఐలు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి కాలనీ, బస్తీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి



బుద్వేల్, సెప్టెంబరు 20 (నమస్తే ఉదయం): ప్రతి కాలనీలో, బస్తీలలో ప్రజలు, కాలనీ సం ఘాల నాయకులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి తెలిపారు. ఒక సీసీ కెమెరా వంద మందితో సమానం అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పండుగల సమయంలో, ఇతర సమయాలలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండ ఉండటానికి ప్రతి కాలనీలో, బస్తీలో సీసీ కెమెరాలు ఉం డటం మంచిదన్నారు. దొంగతనాలు జరిగినప్పుడు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, ఎవరైన గొడవ పడ్డప్పుడు సీసీ కెమెరాలు ఉన్నట్లుయితే నేరాలను అదుపు చేయడానికి, చేధించడానికి సులభం అవుతుం దన్నారు. కాలనీలు విస్తరిస్తున్నాయని, వివిద రాష్ట్రాల ప్రజలు రాజేంద్రనగర్ లాంటి ప్రాంతంలో నివాసం ఉంటున్నారని, వారందరికి శాంతిభద్రతల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. విజయదశమి వేడుకలు, బతుకమ్మ సంబరాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జాగ్రతలు పాటిస్తు నిర్వహించుకోవాలన్నారు. దేవీ దసరా శరన్నవరాత్రులు కూడా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. బస్తీలు, మండ పాలలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించేవారు తప్పని సరిగా అనుమతి తీసుకోవాలన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY.** **“RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733